ప్రజాజ్యోతి
శుక్రవారం । 26। ఏప్రిల్ । 2024
ఖమ్మం

### లోక్ సభ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో

# ఏమైనా ఫిర్యాదులు ఉంటే నాకు తెలపండి.. ఎన్నికల అబ్జర్వర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి



లోకసభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గానికి సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే, ఐ.ఏ.ఎస్. తెలిపారు. గురువారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఒక ప్రకటనలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఖమ్మం లోని ఆఫీసర్స్ గెస్ట్ హౌజ్ లో (ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్) అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 9346293006 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చుని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆయన తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు

## మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ వేసిన రఘురాం రెడ్డి ...వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.. మద్దతు తెలిపిన వామపక్షాలు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి.

కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ( ఆర్ఆర్ఆర్ )నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక

మిగతా 4లో



# బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపాయి

## అందరికీ కావలసిన వ్యక్తి రామ సహాయం రఘురాం రెడ్డి

## రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్

ఖమ్మం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి



రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించి , ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంజీరాల రాజేష్ అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జంజీరాల మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం సమిష్టి నిర్ణయం మేరకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం ను ఎంపిక చేయడం పట్ల జంజీరాల హర్షం వ్యక్తం చేశారు . రాష్ట్రంలో 17 కు 17 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కైవసం చేసుకోబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనలో ప్రతి కుటుంబంపై 250 శాతం నెలవారీ కుటుంబ వ్యయాలు పెరిగాయని ఆర్థిక గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు . ఇండియా కూటమితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 50 శాతం రిజర్వేషన్ తో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు. బీజేపీ , బిఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ కు తెరలేపాయని జంజీరాల ఆరోపించారు . కాంగ్రెస్ ప్రభుత్వం 5 సూత్రాలను విధిగా పాటిస్తోందన్నారు . ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందే కృష్ణమూర్తి ఉన్నారు.

# నేను మీ సేవకుడిని. మోడీకి సైనికుడిని

## తాండ్ర వినోదరావు





కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:

నేను మీ సేవకుడిని మోడీకి సైనికుడిని నన్ను గెలిపించండి అని ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లెలో నిర్వహించిన బిజెపి ర్యాలీలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి తాండ్ర వినోద రావు పాల్గొని మాట్లాడుతూ అభయహస్తం గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. గ్యారెంటీ అంటే కేవలం మోదీ ఇచ్చే గ్యారెంటీ మాత్రమేనని అది ఖచ్చితంగా నెరవేరే గ్యారెంటీ అని తెలిపారు. ప్రసారంలో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వినోద్ రావుకు మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడినుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో వినోద్ రావు మాట్లాడుతూ ఎన్నికల అనగానే మోసపూరిత మాటలతో ప్రజల వద్దకు అనేక పార్టీల వారు వస్తుంటారని వాటిని నమ్మవద్దని మోదీ బాటే ముద్దు దేశం సురక్షితంగా ఉంటేనే దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు సురక్షితంగా ఉంటారన్నారు. గత పది ఏళ్లలో మోదీ నాయకత్వంలో భారతదేశ అగ్రదేశాల సరసన చేరిందన్నారు. అటువంటి భారత దేశం ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిరంత రం పనిచేస్తుందన్నారు. భారతీయ జనతాపార్టీ పాలకులు లేకపోవ డంతో ఖమ్మం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఖమ్మం పార్లమెం ట్ పరిధిలో ఏ గ్రామంలోకి వెళ్లిన

మిగతా 2లో

# నేను మీ సేవకుడిని. మోడీకి సైనికుడిని

(మొదటి పేజి తరువాయి)

అవకాశాలు మెండుగా ఉన్నాయని పాలకుల దూరదృష్టి లోపంతో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారన్నారు. కారేపల్లి జంక్షన్ లో సైతం రైలు సమస్యలు తనకు తెలుసునని పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన వెంటనే రైలు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఖమ్మం ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, పరిశ్రమలకు సంబంధించిన ఒక్క సదు పాయం కూడా సరిగా లేదన్నారు. గ్రామం నుంచి దేశం వరకు అభివృద్ధి మంత్రంగా అవినీతి రహితంగా పాలన సాగిస్తున్న భారతీయ జనతాపార్టీ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోడీ నాయకత్వంలో 400 సీట్లను గెలుచుకోబోతుందని, అందులో ఖమ్మం సీటును సైతం భాగస్వామ్యం చేయడానికి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీలోని అన్ని వర్గాలకు సముచితం స్థానం లభిస్తుందని గిరిజన మహిళలకు దేశ రాష్ట్రపతిగా అవకాశం కల్పించారన్నారు. మీలో ఒకడిగా ఎప్పటికీ పనిచేస్తానని అన్నారు. అంతకుముందు బాబాసాహెబ్ అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ప్రతి దుకాణం తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య శ్యామ్ రాథోడ్,


వైరా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధులు కల్తీ రాంప్రసాద్, దొడ్డ అరుణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ళ బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సింగరేణి మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి ప్రదీప్, మల్లేష్, సీనియర్ నాయకులు తురక నారాయణ, నాయకు లు తాళ్లూరి రాంబాబు, పోదెం రామ్మూర్తి, సుజాత, చిరునోముల రామారావు, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు

ఖమ్మం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి

ఈరోజు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి తండ్రి మాజీ ఎమ్మెల్యే,మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీ నూకల నరేష్ రెడ్డి. ఈ సందర్భంగా రామ సహాయం సురేందర్ రెడ్డి ని తుమ్మల నాగేశ్వరరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుసాదు రమేష్ రెడ్డి, రావూరిసైదుబాబు, తుపాకుల ఎలగొండ స్వామి, చావ నారాయణరావు కార్పొరేటర్ కమర్తపు మురళి,వల్లపు ఉపేందర్(లక్కీ) బొమ్మ ఉదయ్‌తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## అంగరంగ వైభవంగా జరుగుతున్న గురువమ్మ తల్లి జాతర



కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో కొలువై ఉన్న గురువమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈనెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే జాతర కార్యక్రమాలలో భాగంగా గురువారం అమ్మవారికి ఉదయం 7 గంటల నుంచి నిత్య పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఆలయం ముందు మెడికల్ క్యాంపును నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ఆవరణ పరిధిలో భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారి కళ్యాణం, అనంతరం ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాగా 26వ తేదీ నిత్య పూజలు, పూల కప్పెర, 27వ తేదీ గ్రామప్రభలు, 28వ తేదీ బోనాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు బుడిగ సత్యనారాయణ, పుల్లకాని శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల గురువయ్య, మధ్యాహ్నపు శ్రీను, అలెం లింగరాజు, బానోతు వీరభద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..

### తల్లాడ తహసిల్దార్ రవికుమార్..

తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం తల్లాడ మేజర్



పంచాయతీలో తల్లాడ తహ శీల్దార్ రవికుమార్ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, కేతినేని చలపతిరావు, గాదె కృష్ణారావు, ఆర్ఐ భాస్కర్ నాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు

## గంధసిరిలో యువకుడు దారుణ హత్య

ముదిగొండ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి



ఓ మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఇద్దరు యువకులు కలిసి ఓ యువకుడుపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసిన సంఘటన మండలపరిధిలో గంధసిరి గ్రామంలో గురువారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.గంధసిరి గ్రామానికి చెందిన ఎస్కె షరీఫ్(26) అనే యువకుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ ల ఉంటూ బుధవారం గ్రామంలో తన స్నేహితుడు వివాహంకు హాజరై సందర్భంగా గ్రామంలో రాత్రి బెల్ట్ షాప్ వద్ద తన ఫ్రెండ్ తో మద్యం సేవిస్తుండగా అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో షరీఫ్ కు అక్రమ సంబంధం ఉందని నెపంతో మామిడి వెంకటేశ్వర్‌రావు,వంశీ అనే యువకులు మద్యం షాపు వద్ద షరీఫ్ తో వాగ్వావాదంతో గొడవకు దిగారు.ఇరువురి మధ్య ఘర్షణ వద్దని వారించి షరీఫ్ స్నేహితుడు రాము షరీఫ్ ని తీసుకొని,గ్రామ పాఠశాల సెంటర్‌కి వెళ్ళగా,వారిని వెంబడించిన వంశీ,వెంకటేశ్వర రావు సెంటర్లో షరీఫ్ తో మరోసారి ఘర్షణకు దిగి జ్ఞానేంద్రాలపై తీవ్రంగా దాడి చేయగా షరీఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఖమ్మం రూరల్ సిఐ రాజిరెడ్డి, ఎస్సైగజ్జెల నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.మృతుడు తల్లి ఎస్కె సొందుబి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## తాండ్ర వినోదరావుకి మా ఊరు మా మేనిఫెస్టో అందజేత

కారేపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:



మా ఊరు అభివృద్ధి కోసం మా మేనిఫెస్టోను అమలు చేయాలని కోరుతూ సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావుకు గురువారం మా ఊరు మా మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇందుర్తి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో నిలబడబోయే అభ్యర్థులకు మా ఊరు మా మేనిఫెస్టో పేరుతో కరపత్రాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదేవిధంగా అందించానన్నారు. పార్లమెంట్ అభ్యర్థుల సైతం తమ సమస్యలు ఇదేవిధంగా తెలియజేస్తామన్నారు. స్పందించిన వినోద్ రావు ఎన్నికలలో గెలిచిన తర్వాత ఈ సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సింగరేణి గ్రామ సమీపంలో బొగ్గు గనులు బయటపడగా, బొగ్గుగనులకు ఈ గ్రామం పేరే పెట్టుకున్న సింగరేణి సంస్థ రికార్డ్ స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని చేస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మన దేశంలోనే అగ్రగామి సంస్థగా ఇప్పటికీ కొనసాగుతున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి ఉరఫ్ కారేపల్లి గ్రామం మాత్రం నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బొగ్గు గనుల పుట్టినిల్లుగా సింగరేణి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ మే నెల 13వ తేదీన జరిగే ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు మా ఊరు-మా మ్యానిఫెస్టో పేరుతో ఈ వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పెవిలియన్ గ్రౌండ్లో వాకర్స్‌ను కలిసి

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన నామ నాగేశ్వరరావు

**- అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు : వాకర్స్ అభిమానం**

**- నామ లక్షల నిధులతో గ్రౌండ్ లో వసతులు**

**-నామకి కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్**



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి

బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు.గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామ కి వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు , కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్,పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పనిసరిగా ఈ సారి కూడా నామ కే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ, భాస్కర రావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# సత్య నాగ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించిన మట్ట దయానంద్

కల్లూరు ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి:

ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరి ఆశయం వెనుక బలమైన కారణాలు ఉంటాయి. ఒక్కొక్కరిది ఒకో రకమైన ఆలోచన.అలాగే మండలంలోని వెన్నవల్లి గ్రామానికి చెందిన కావేటి సత్యం,నాగమణి దంపతుల కుమారుడు కావేటి రాధాకృష్ణమూర్తి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పునర్జన్మ ఇవ్వాలనే లక్ష్యంతో సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ (రి. నెం.98/2024) ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.గురువారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా స్వచ్ఛంద సేవ సంస్థ లోగో, పోస్టర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మట్టా దయానంద్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుతో నిరంతరం తల్లిదండ్రుల జ్ఞాపకాలను గుర్తుంచుకోవాలనే సంకల్పం గొప్పదని అన్నారు.ఆ జ్ఞాపకాలను పదిమందికి పంచాలనే సదుద్దేశంతో సంస్థ ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా సేవలు అందించి ప్రతి




ఒక్కరికి వారి తల్లిదండ్రులు గుర్తు ఉండేలా చెయ్యాలనుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో సత్యనాగ స్వచ్ఛంద సేవ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, ఎందరో అభాగ్యులకు బాసటగా నిలవాలని,సంస్థ నిర్వాహకులు కావేటి రాధాకృష్ణమూర్తి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని తద్వారా తమ తల్లిదండ్రులను నిరంతరం ప్రజల మధ్యలో జీవించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ వున్నం జ్ఞాన సుందరి( ఆంధ్ర సీతక్క),కావేటి దేవిహర్ష,చీరాల రవిచంద్,మా రత్తమ్మ సేవా సొసైటీ చైర్మన్ ఇసనపల్లి శ్రీనివాస్,అక్షిత మీడియా న్యూస్ ఛానల్ సీఈఓ నాతరి రంజిత్,మీసేవ నిర్వాహకులు కామిశెట్టి శ్రీను, గోవింద్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తీర్థం పుచ్చుకున్న తల్లాడ ఎంపీటీసీ తిరుమలదేవి దంపతులు

తల్లాడ, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్:

ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నాయకత్వంలో,పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో తల్లాడ మండల స్వతంత్ర ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి, నాగులు దంపతులు, వారి అనుచరులు గురువారం భారతీయ జనతా పార్టీ లో చేరారు. బీజేపీలో చేరిన వారిలో చల్లా నవీన్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, ప్రవీణ్, ఇతర నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ తిరుమలదేవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, ఖమ్మం లో వినోద్ రావు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని భావించి బీజేపీలో చేరామని చెప్పారుఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు




# యాదవ సంఘం ఆధ్వర్యంలో కూరాకుల నాగభూషణంకు ఘన సన్మానం

ఖమ్మం ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం సన్మానసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం బైపాస్ రోడ్డులోని సప్తపది ఫంక్షన్ హాలులో గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో నాగభూషణం బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ..**

ప్రధాని మోడీ తాను బీసీనని చెప్పుకుంటూనే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నరు. ఆయన పదేళ్ల నుంచి అత్యున్నత పదవిలో ఉన్నా కూడా కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు. మహానేత కేసీఆర్ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని మోడీ పదేళు ్లగా తొక్కి పెట్టారు. కులగణన చేపట్టాలని అన్ని వర్గాల ప్రజల నుంచి డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తున్నా మోడీ పట్టించుకోవడం లేదు. కులగణన,బీసీ,మహిళా రిజర్వేషన్స్ అమలు జరగాలంటే బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాలనినామ నాగేశ్వరరావు వంటి బలమైన నాయకుడు పార్లమెంటులో ఉంటేనే ప్రజల న్యాయమైన హక్కులకు పరిష్కారం దొరుకుతుంది. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతునిద్దాం నామను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాంఈ కార్యక్రమంలో "జై తెలంగాణ జైజై తెలంగాణ","జై యాదవ జైజై యాదవ","బీఆర్ఎస్ లోకసభ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం నామ నాగేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవిచంద్రను పలువురు యాదవ



ప్రముఖులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు.

## కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్‌కు ఆటో, బైకులతో ప్రదర్శన..

నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, ముస్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమాలని కచ్చితంగా అమలు చేయాలి

## డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:



ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే అన్నారు. గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ %ఢ% మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సర్టిఫికేషన్ %ఢ% మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రచారానికి ప్రకటనలు, పెయిడ్ న్యూస్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్‌కి మాతృవియోగం

## రిటైర్డ్ టీచర్ ప్రమీల భౌతికకాయానికి నివాళులర్పించిన పలువురు నేతలు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :









తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ నాయకులు కొప్పుల అశోక్ మాతృమూర్తి అయిన కొప్పుల ప్రమీల 64 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ గురువారం మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ కొండ బాల కరుణాకర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, చిలకబత్తిని కనకయ్య, ఖమ్మం కార్పొరేటర్ బిజ క్లెమేంట్, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, అజ్మీర బాలాజీ, మల్లీడు రమేష్, కొప్పుల వెంకటరావు, మల్లీడు భాగ్యమ్మ, సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పులు గుజ్జు వెంకటస్వామి, రాయల రాజా, అంగిరేకుల పిచ్చయ్య, సిపిఎం మండల నాయకులు కొలిచలం వెంకటేశ్వర్లు, జమ్మి జైపాల్, కొప్పుల రమేష్, పూజ మత్తయి, దోమల రమేష్, ఉండేటి ధర్మరాజు, తురక వెంకన్న, కొండపల్లి విజయ్ కుమార్, కొమ్ము రాఘవులు, పోలెబోయిన ఏడుకొండలు, ఏగూరి దాస్, ఉండేటి దాస్, ఉబ్బని వెంకన్న తదితరులు ప్రమీల టీచర్ భౌతికయానికి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఉపాధి సమస్యలు పరిష్కరించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్

ముదిగొండ ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి :

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బాణాపురంలో గురువారం ఉపాధి కూలీలు చేస్తున్న పని ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ట్రాక్టర్లు అందుబాటులో లేక వేతనం పడట్లేదుని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేక పంచాయతీ వర్కర్ తో పని చేయిస్తున్నారని, ,ప్లేసిప్పులు,ఇవ్వకపోవడం వల్ల రోజువారి కూలి తెలియక కూలీలు ఆందోళనలో ఉన్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 33 జీఓ తెచ్చి ఉపాధి కూలీల్లో కుల విభజన తెచ్చి,ఉపాధి పనికి బడ్జెట్ తగ్గించారన్నారు. గతంలో ఇచ్చిన వేసవి కాలం,అలివేన్స్ లు రద్దుచేసి ఉపాధి పని లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. భూస్వాములు,ధనికుల,ప్రయోజనాలకు లాభం చేరుకొచ్చే విధానాన్ని ప్రధాని మోడీ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. తక్షణం కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి 3 లక్షల కోట్ల కేటాయించాలని,రోజు కూలీ రూ 600 ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలన్నారు. ఉపాధి హామీలో డ్రోన్ పద్ధతులను ఉపసంహరించుకోవాలన్నారు. రద్దు చేసిన సమ్మర్ అలవెన్సను పునరుద్ధరించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు మంచినీళ్లు, టెంట్లు,మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఉపాధి కూలీలకు, నష్టం చేసే మోడీ,బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని,ఉపాధి కూలీలను



మెరుగు సత్యనారాయణ కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య కూలీలు ఎం రమేష్,వేముల కరుణాకర్,వేముల రాజకుమారి,భవాని,ముడుసు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.